ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న శ్రీనివాస్, రాజ్‌కిరణ్

ఎల్బీనగర్, డిసెంబర్ 22: అయ్యప్ప నామ స్మరణతో చైతన్యపురి వీధులు మార్మోగాయి. శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం చైతన్యపురి పరిమల హోమ్స్ 3 అపార్ట్‌మెంట్ సముదాయంలోని ఎన్న మల్ల శ్రీనివాస్, రాజ్‌కిరణ్ నివాసంలో వైభవంగా జరిగింది. చందర్ గురుస్వామి నేతృత్వంలో శ్రీ గణపతి, షణ్ముక, అయ్యప్ప స్వాముల పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజన కార్యక్రమాలతో అయ్యప్ప నామస్మరణతో భక్తులు తన్మయత్వంలో మునిగితేలారు. పడిపూజ అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్: నలభై ఐదు రోజుల మండల దీక్షను పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడులు కట్టుకున్న అనంతరం రఘు గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమలై బయలుదేరి వెళ్లారు.

పేద జంటకు వివాహం

మొగుళ్లపల్లి యువసేన ఆధ్వర్యంలో పేద జంటకు వివాహం జరిపించారు. కొత్తపేట ధ్యానాంజనేయస్వామి దేవాలయంలో వధూవరులు సంగీత, అరవింద్ పేద జంటకు మొగుళపల్లి యువసేన ఆధ్వర్యంలో వివాహాన్ని నిర్వహించారు. ఈ జంటను యువసేన చైర్మన్ మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా కోటగిరి సుధాకర్, రామిని విజయ్, చవ చంద్రమౌళి, బాల్‌రెడ్డి, బస్పా శ్రీనివాస్, బొగ్గారపు వెంకటేశ్ ఆశీర్వదించారు.

–ఎల్బీనగర్, డిసెంబర్ 22

పేదలకు అండగా ఉంటా

● ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్22: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు చవ్వ శ్రావన్, గాజుల మధు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆదివారం వినతి పత్రం అందజేశారు. లెనిన్ నగర్ రైతు బజార్ నుంచి బడంగ్‌పేట కమాన్ వరకు రోడ్డు అధ్వానంగా ఉందని వారు తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహన దారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. రహదారులకు మరమ్మతులు చేయించాలన్నారు.

దివ్యాంగులను అభినందించిన ఎమ్మెల్యే..

బడంగ్‌పేటకు చెందిన దివ్యాంగులు జాతీయ స్థాయి దివ్యాంగుల క్రికెట్ పోటీలలో కప్ సాధించిన సందర్భంగా రామ కృష్ణ ఆధ్వర్యంలో దివ్యాంగులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిశారు. దివ్యాంగులు పట్టదలతో క్రికెట్‌లో ప్రతిభ కనబర్చిడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బడంగ్‌పేట అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మీర్‌పేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పకు ప్రత్యేక పూజలు

కందుకూరు: నిత్య జీవితంలో ప్రజలు మానసికంగా ప్రశాంతంగా ఉండాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాలులో మండల కేంద్రం స్వాములు అయ్యప్ప దీక్ష చేపట్టి 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇరుముడి పూజలు నిర్వహించారు. అయ్యప్పలు హోమాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం శబరి యాత్రకు బయలు దేరారు.ఈ సందర్భంగా ఆమె అయ్యప్పను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవానుగ్రహం ప్రజలపై ఉండాలని కోరారు. అయ్యప్ప కృప ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ తాళ్ల అనురాధ రాములు, జంగయ్య, ఆనేగౌని దామోదర్‌గౌడ్, డైరెక్టరు పొట్టి ఆనంద్, మాజీ డైరెక్టరు సామ ప్రకాశ్‌రెడ్డి,యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొడపు వెంకటేశ్‌గౌడ్, పాండుగౌడ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్, తల్లొజు వినోద్ చారి, కాసొజు ప్రశాంత్‌చారి, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, రామిడి రాంరెడ్డి, కామేశ్‌రెడ్డి, శ్రీధర్, అంజయ్య, తిరుపతయ్య,గణేశ్, అంజయ్య, సతీశ్, గురుస్వాములతో అయ్యప్పలు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత..

పేదలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి అరవింద్ చారి చేతికి సంబంధించిన శస్త్ర చికిత్స కోసం డబ్బులు లేకపోవడంతో స్థానిక మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డితో సబితా ఇంద్రారెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. వెంటనే ఆమె స్పందించి తక్షణమే ఎల్ఓసీ ద్వారా మంజూరైన రూ. 40వేల లెటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కప్ సాధించిన దివ్యాంగులను అభినందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరులో అయ్యప్పపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాధితులకు ఎల్వోసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సబిత

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

రామంతాపూర్,డిసెంబర్ 22: ఉప్పల్ శ్రీనివాస హైట్స్ వద్ద చర్చిలో ఆదివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్

నాయకులు భాస్కర్,హనుమంతా రెడ్డి,అర్జున్‌రెడ్డి, హనుమంత్, రాజవర్ధన్,వెంకటేశ్,మహిళా అధ్యక్షురాలు అనితారెడ్డి,పద్మ, కృష్ణ,హనుమంత్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

నినాదాలు చేస్తున్న సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు

మన్సూరాబాద్, డిసెంబర్ 22: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తక్షణమే కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు డిమాండ్ చేశారు. ఆదివారం సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చామకూర రాజు మాట్లాడుతూ హోం మంత్రి పదవిలో కొనసాగుతున్న అమిత్‌షా అహంకార ధోరణితో అంబేద్కర్‌ను అవమానపరిచారన్నారు. హోం మంత్రి పదవి నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయకపోతే దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వ మెడలను వంచుతామని హెచ్చరించారు. సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి కేవీ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి కొండల్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోరశ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ డబ్బాలు పంపిణీ

వైదేహినగర్ నార్త్ కాలనీలో చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తున్న అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 22 : చెత్త నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. వైదేహినగర్ నార్త్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఆదివారం చెత్త సేకరణ డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ప్రతి ఇంటికి రెండు డబ్బాలను అందజేసిందన్నారు. వాటి స్థానంలో వైదేహినగర్ నార్త్ కాలనీ సంక్షేమ సంఘం సొంత ఖర్చులతో డబ్బాలను అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతి కాలనీలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా నిల్వచేసి ఆటో రిక్షాల్లో వేయాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీ అధ్యక్షుడు రాంబాబును ఆయన అభినందించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికే అధిక ప్రాధాన్యం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

మలక్‌పేట, డిసెంబర్ 22: సైదాబాద్ డివిజన్‌లో ఎక్కువ కాలం మన్నిక వచ్చే సీసీ రోడ్ల నిర్మాణానికే అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. సైదాబాద్ ఎస్‌బీహెచ్–సీ కాలనీలో రామ్స్ రెసిడెన్స్ నుంచి మూన్‌స్టార్ పాఠశాలకు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్లను ఒక్కసారి నిర్మిస్తే 30 ఏండ్ల వరకు పాడవవని అన్నారు. బీటీ రోడ్లకు కొంచెం తేమ తగిలినా, రోడ్డుపై నీరు నిలిచినా తొందరగా పాడవుతాయని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీల్లో సీసీ రోడ్లను నిర్మించటం జరిగిందని, దశలవారీగా అన్ని కాలనీల్లో నిర్మిస్తామని ఆమె తెలిపారు. రహదారుల నిర్మాణాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీ సంక్షేమ సంఘ కార్యదర్శి చారి, సభ్యులు రవీందర్, నీరజ, సుస్మిత, మమత, రాజారాం, సుభాశ్, రవి పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

కందుకూరు, డిసెంబర్ 22 : ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సరికొండ పాండు తెలిపారు. కందుకూరు గ్రామంలో కొండేటి సూపర్ స్పెషల్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ప్రజలకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ మన్నే జయేందర్ ముదిరాజ్,సురుసాని జైపాల్‌డ్డి, మేనేజింగ్ డైరెక్టరు కొంబేటి మల్లయ్య, డాక్టరు ప్రమోద్ కుమార్, వైద్య బృందం పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

కాప్రా, డిసెంబర్ 22: బహిరంగప్రదేశాల్లో చెత్తవేయకుండా కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బాబానగర్‌లో స్థానిక కాలనీవాసుల సహకారంతో బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ చెత్తవేయకుండా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, మైకులను కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్ నరేష్, ఎస్ఎఫ్ఏ సప్నా, కాలనీ అధ్యక్షులు జలగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉమ, కాలనీవాసులు పాల్గొన్నారు.అదే విధంగా హెచ్‌బీకాలనీలోని ఇందిరానగర్ రోడ్డులో స్వచ్ఛ ఆటో డ్రైవర్ చెక్క శ్రీను సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛఆటో డ్రైవర్ చెక్క శ్రీనును శాలువాతో కార్పొరేటర్ సత్కరించారు. శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్ యాదయ్య పాల్గొన్నారు.

శ్రీనును శాలువాతో సత్కరిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

శ్రద్ధానందస్వామి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

మాట్లాడుతున్న ఆర్య మహాసభ ఢిల్లీ ప్రతినిధి వినయ్ ఆర్య

సైదాబాద్, డిసెంబర్ 22: సనాతన ధర్మ పరిరక్షణ వ్యాప్తి కోసం కృషి చేసిన శ్రద్ధానంద సరస్వతి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్య మహాసభ ఢిల్లీ ప్రతినిధి వినయ్ ఆర్య అన్నారు. స్వామి శ్రద్ధానంద బలిదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని సైదాబాద్ ఆర్య సమాజ్‌వద్ద గురుకుల కన్యా, గురుకుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణ కోసం వైదిక గురుకులాలను ఏర్పాటుచేసి బాల బాలికల్లో చైతన్యం కల్పించిన మహనీయుడు శ్రద్ధానందస్వామి అని అన్నారు. సమాజంలో అసమానతల తొలగింపు కోసం గురుకులాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా యువతలో వైదిక ధర్మ ప్రచారాన్ని వ్యాప్తి చేశారని పేర్కొన్నారు. స్వామి శ్రద్ధానంద ఆశయాలను అనుసరిస్తూ యువత భావితరాలకు పంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య మహాసభ ప్రతినిధులు విశ్వశ్రావ్, యజ్ఞ బ్రహ్మ ధర్మతేజ, కొసరాజు రవీంద్రనాథ్, సైదాబాద్ ఆర్య సమాజ్ అధ్యక్షుడు వీరేంద్రకుమార్, అరవింద్ ఆర్య, కావేటి పృథ్వీ కృష్ణ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 22 : పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 23 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.7.54లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. తమ కార్యాలయం సిబ్బంది సీఎం కార్యాలయ అధికారులతో సంప్రదింపులు జరిపుతూ వీలైనంత త్వరగా బాధితులకు చెక్కులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనాథలకు దుప్పట్లు పంపిణీ

మన్సూరాబాద్, డిసెంబర్ 22: రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న అనాథలకు చేయూతనివ్వాల్సిన బాధ్యతపై సామాజిక కార్యకర్తలపై ఉందని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, పర్యావరణవేత్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ అన్నారు. దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, ఎల్బీనగర్, మన్సూరాబాద్, నాగోల్, మలక్‌పేట్, కోటి, ఆబిడ్స్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై నిద్రిస్తున్న అనాథలకు ఆయన దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సేవాతత్వాన్ని అలవర్చుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు.

బాయ్స్ హాస్టల్‌ను తొలగించాలి

రామంతాపూర్, డిసెంబర్ 22: రామంతాపూర్ నెహ్రూనగర్ లో ఇండ్ల మధ్యలో ఉన్న బాయ్స్ హాస్టల్‌లో ప్రతి రోజూ గొడవలు దాని వలన తాము ఇబ్బందులు పడుతున్నామని, దాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. రాత్రి వేళలలో విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారని స్థానికులు సుర్వి మురళి, నర్సింగ్‌రావు,యోనా,వెంకట్ రెడ్డి,వేణుగోపాల్ ఉప్పల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. మందు తాగి సీసాలను విసిరి వేస్తున్నారని, ఇది ఏంటిని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఫిర్యాదు పేర్కొన్నారు. రాత్రి వేళలో ఇక్కడి నుంచి వెళ్లాంటే కాలనీ వాసులు భయపడుతున్నారన్నారు. ఈ విషయమై ఉప్పల్ సీఐ కి వివరించారు. హాస్టల్‌కు అనుమతిలేదన్నారు.రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. జనావాసాల మధ్య ఉన్న హాస్టల్‌ను తొలగించాలన్నారు.

అధ్వానంగా సాకేత్ కాలనీ రోడ్లు

కాప్రా, డిసెంబర్ 22:'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా తయారైంది కాప్రాడివిజన్‌లోని సాకేత్ కాలనీ పరిస్థితి. ఒకప్పుడు సాకేత్ కాలనీ అంటేనే అందమైన భవనాలకు, ఆహ్లాదకరమైన వాతావరణానికి పెట్టింది పేరు. అలాంటి కాలనీలో నేడు రోడ్లంటేనే వామ్మో ... అనే పరిస్థితికి వచ్చిందంటే ఈ కాలనీలో రోడ్లు ఎంత దయనీయంగా తయారయ్యాయో అర్థమవుతుంది. కాలనీ మెయిన్ గేటు నుంచి అశోక్ స్థూపం ఉన్న కూడలి నుంచి ఒర్ల ఫంక్షన్‌హాలు వరకు ఉన్న అరవై అడుగుల ప్రధాన రోడ్డుతో సహా కాలనీలోని దాదాపు అన్ని అంతర్గత రోడ్లు దెబ్బతిని, గతుకుల మయంగా మారాయి.

ఎన్జీవోస్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 22 : ఎనీవోస్ కాలనీలో రూ.78లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజా ధనం వృథా కాకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రావు, కాలనీ వాసులు పంపన వెంకటేశ్వర్లు, సోమయాజులు, శ్యామ్‌కుమార ఆనంద్, వర్ధిని, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

పూర్వీకులు గోవులను ఆరాధించేవారు

మాట్లాడుతున్న ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ శివశంకర్

సైదాబాద్, డిసెంబర్ 22: తల్లితో సమానమైన గోవులను పక్కనబెట్టి ఇండ్లల్లో కుక్కలను పెంచుకుంటున్న సంస్కృతి నానాటికి పెరిగిపోతుందని, దానిని విడనాడాలని ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ శివశంకర్ సూచించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు గో రక్ష మహా పాదయాత్ర నిర్వహిస్తున్న బాలకృష్ణ గురుస్వామి పాదయాత్ర నగరానికి చేరుకున్న సందర్భంగా సైదాబాద్ డివిజన్‌లోని గడ్డిఅన్నారం చింతచెట్టు వద్ద నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పూర్వీకులు గోవులను దైవ సమానంగా, తల్లిగా ఆరాధించేవారని, గోవులను విలువైన ఆస్తులుగా పరిగణించి భరణంగా ఇచ్చేవారని తెలిపారు. సృష్టిలో గోవులు ఎంతో విశిష్టమైనవని, పురాణాల్లో, వేదాల్లో గోవులకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారని ఆయన తెలిపారు. కాకతీయ రాజులు, చోళులు, పల్లవులు, విజయనగర రాజుల చట్టాలను తాను చదివానని, వారు గోవులను ఎంతో ఆరాధించేవారని, గోవులకు విశిష్ట స్థానాన్ని ఆపాదించారని ఆయన తెలిపారు. తల్లితో సమానమైన గోవులను హింసించేవారికి, హంతకులకు నాన్ బెయిలబుల్ శిక్షలు విధించాలని అన్నారు. గోవులకు తప్పుడు పత్రాలు జారీ చేస్తున్న మానవత్వం లేని పశు వైద్యులు కూడా శిక్షార్హులేనని ఆయన పేర్కొన్నారు. ఎద్దులను కూడా ఆవులుగా పరిగణించాలని సూచించారు. గో హంతకులకు నాన్ బెయిలబుల్ శిక్షలు విధిస్తే గో హత్యలు, హింసలు ఆగిపోతాయని ఆయన తెలిపారు. అనంతరం పాదయాత్ర నిర్వాహకులు బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ ఇప్పటి వరకు 87 రోజుల్లో తొమ్మిది రాష్ట్రాల్లో 2700 కిలోమీటర్లు పాదయాత్రచేశానని, మరో 93 రోజులు పాదయాత్రచేసి కన్యాకుమారికి చేరుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ దక్షిణ ప్రాంత గోరక్ష ప్రముఖ్ యాదగిరి రావు, హై కోర్టు చెస్ట్ ఇన్‌చార్జి శ్రీనాథ్, అగర్వాల్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో పడిపూజ

అంబర్‌పేట, డిసెంబర్ 22 : శ్రీహరిహర పుత్ర అయ్యప్పస్వామి మహా పడిపూజ ఆవుల రాములు గురుస్వామి, అఖిల్ కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా జరిగింది. వాసుదేవన్ నంబుద్రి గురుస్వామి చేతుల మీదుగా జరిగిన ఈ పడిపూజ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు. శ్రీభవాని మహాశాస్తా భజన సమాజ్ బృందం ఆలపించిన అయ్యప్ప భజన గీతాలు అలరించాయి.